సర్క్యులర్‌ను రద్దు చేయాల్సిందే..

వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో బంద్ పాక్షికం

ఉస్మానియా యూనివర్సిటీ: ఉస్మానియా యూనివర్సిటీలో ఎలాంటి ఆందోళనలు నిర్వహించకుండా అధికారులు జారీ చేసిన సర్క్యులర్‌కు వ్యతిరేకంగా వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో పిలుపునిచ్చిన ఓయూ బంద్ గురువారం పాక్షికంగా జరిగింది. ఆర్ట్స్ కళాశాలలో తరగతులను బహిష్కరించి, ర్యాలీకి బయలుదేరగా పోలీసులు అప్రజాస్వామికంగా ఆర్ట్స్ కళాశాలలో చొరబడి విద్యార్థి నాయకులను అరెస్టు చేశారు.ఈ క్రమంలో విద్యార్థులకు, పోలీసులకు మధ్య తీవ్ర వాగ్వాదం జరిగింది. అనంతరం విద్యార్థి సంఘాల నాయకులు మాట్లాడుతూ .. గత వారం రోజులుగా సర్క్యులర్ వెనక్కి తీసుకోవాలని శాంతియుతంగా పోరాడుతుంటే రాష్ట్ర ప్రభుత్వం, ఓయూ వీసీ, రిజిస్ట్రార్ మౌనం వహించాలని

ఓయూ ఆర్ట్స్ కళాశాల ప్రధాన ద్వారం ముందు ధర్నా చేస్తున్న విద్యార్థి నాయకులు

మండిపడ్డారు. ఓయూ అధికారుల మొండి వైఖరిని నిరసిస్తూ బంద్ నిర్వహించామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి రాకముందు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏడో గ్యారెంటీగా ప్రజాస్వామ్యాన్ని అమలు చేస్తామని చెప్పి, నేడు నిర్బంధాన్ని ప్రయోగిస్తున్నారని ధ్వజమెత్తారు. రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థి, ప్రజా ఉద్యమాలపై ఆంక్షలు విధిస్తున్నారని దుయ్యబట్టారు. ప్రజాపాలన అంటే ఇదేనా అని ప్రశ్నించారు. విద్యార్థి ఉద్యమాలపై ఆంక్షలు విధిస్తూ అణచివేస్తున్న సర్క్యులర్ ఇకనైనా రద్దు చేసి యూనివర్సిటీలో స్వేచ్ఛ వాతావరణాన్ని నెలకొల్పాలని డిమాండ్ చేశారు. క్యాంపస్‌లో ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని అన్నారు. విద్యారంగానికి నిధుల కేటాయింపులో అన్యాయం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు.

విద్యారంగానికి కేవలం 7.5% నిధులు కేటాయించారని గుర్తు చేశారు. కేవలం రూ. 500 కోట్లతో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న యూనివర్సిటీలను ఎలా బాగు చేస్తారో చెప్పాలని కోరారు.

బీసీఏ పరీక్షా తేదీల ఖరారు

ఉస్మానియా యూనివర్సిటీ: ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని బీసీఏ పరీక్షా తేదీలను ఖరారు చేసినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. బీసీఏ రెండు, నాలుగు, ఆరో సెమిస్టర్ రెగ్యులర్, అన్ని సెమిస్టర్ల బ్యాక్‌లాగ్ పరీక్షలను వచ్చేనెల మూడవ తేదీ నుంచి నిర్వహించనున్నట్లు ప్రకటించారు. పరీక్ష తేదీల పూర్తి వివరాలను ఓయూ వెబ్సైట్‌లో చూసుకోవాలని సూచించారు.

వివిధ కోర్సుల పరీక్షా ఫలితాలు విడుదల

ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని వివిధ కోర్సుల పరీక్షా ఫలితాలను విడుదల చేసినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. బీసీఏ రీవాల్యుయేషన్ ఫలితాలతోపాటు ఎంఫార్మసీ (పీసీఐ) మొదటి, రెండు, మూడో సెమిస్టర్ రెగ్యులర్ పరీక్షల ఫలితాలను విడుదల చేసినట్లు చెప్పారు. ఈ ఫలితాలను ఓయూ వెబ్సైట్ www. osmania. ac. inలో చూసుకోవాలని సూచించారు.

'రివాల్యుయేషన్' కు దరఖాస్తుల ఆహ్వానం

ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని పీజీ డిప్లొమా ఇన్ ఎర్లీ ఇంటర్వెన్షన్ పరీక్షా ఫలితాల రివాల్యుయేషన్‌కు దరఖాస్తులను స్వీకరించనున్నట్లు అధికారులు తెలిపారు. ఈ రివాల్యుయేషన్‌కు ఒక్కో పేపర్‌కు రూ.800 చొప్పున చెల్లించి ఈ నెల 25లోగా టీఎస్ ఆన్‌లైన్ కేంద్రాల ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఇతర వివరాలకు ఓయూ వెబ్సైట్లో చూసుకోవచ్చని సూచించారు.

చెత్త తొలగింపు పనులు ప్రారంభం

ఉస్మానియా యూనివర్సిటీ: బౌద్ధనగర్ డివిజన్, ఏఆర్కే నగర్‌లో స్థానిక కార్పొరేటర్ కంది శైలజ పర్యటించారు. అక్కడ ఉన్న నాలాలో చెత్త ఎక్కువయి వాటర్ రివర్స్ అయ్యి పలు కాలనీల ప్రజలు ఇబ్బంది పడుతున్న విషయం తెలుసుకొని అక్కడికి వెళ్లిన కార్పొరేటర్ అధికారులతో మాట్లాడి చెత్తను తొలగించే పనులు ప్రారంభించారు. జీహెచ్ఎంసీ జోనల్ కమిషనర్ రవి, ఈఈ కవిత, మాజీ కార్పొరేటర్ కంది నారాయణ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల హక్కులను కాలరాస్తున్న ప్రభుత్వం

చిక్కడపల్లి, మార్చి 20: ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థుల రాజ్యాంగ హక్కులను కాలరాస్తున్న రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థి సంఘాల హక్కులకు భంగం కలిగే నియంతృత్వ ప్రజాస్వామిక సర్క్యులర్‌ను తక్షణమే వాపస్ తీసుకోవాలని తెలంగాణ ప్రజా ఫ్రంట్ రాష్ట్ర కమిటీ అధ్యక్షుడు భూషణ్, రాష్ట్ర కన్వీనర్ సంజీవరావు, అంబన్న సత్తయ్య , రమాదేవి ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. ఉస్మానియా విశ్వవిద్యాలయంలో విద్యార్థులకు సరైన మౌలిక సదుపాయాలు లేనప్పుడు విద్యార్థి సంఘాలు వాటిపై అడిగే హక్కు ఉంటుందన్నారు. ప్రజాస్వామ్యంగా విద్యార్థి సమస్యల పట్ల మాట్లాడనివ్వకుండా ఆంక్షలు పెట్టడం అంటే పేద విద్యార్థులను చదువు నుంచి దూరం చేయడమే అవుతుందని పేర్కొన్నారు. విశ్వవిద్యాలయాల్లో ప్రజాస్వామిక వాతావరణం నెలకొల్పాలని కోరారు. విశ్వవిద్యాలయాల్లో ఖాళీ పోస్టులను భర్తీ చేసి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించి, రేపటి భావి తరాలకు మంచి పౌరులుగా అం దించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని అన్ని విశ్వవిద్యాలయాల్లో ఎటువంటి ఆంక్షలు లేకుండా, అణిచివేత లేకుండా ప్రజాస్వామ్య వాతావరణం నెలకొల్పాలని అన్నారు. ఆప్రజాస్వామికమైన సర్క్యులర్‌ను తక్షణమే రద్దు చేయాలని, లేనిపక్షంలో అన్ని విద్యార్థి సంఘాలు ప్రజా సంఘాలు మేధావులు, కవులు, రచయితలు ,కళాకారులు, ప్రజాస్వామిక వాదులు, ప్రతిపక్ష పార్టీలను ఐక్యం చేసి రాజ్యాంగ బద్ధంగా పెద్ద ఎత్తున ఆందోళన చేస్తాం అని హెచ్చరించారు. కార్యక్రమంలో ప్రజాఫంట్ నాయకులు ప్రభాకర్ రామారావు, ప్రవీణ్ కుమార్ , నరసింహారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అంతర్జాతీయ పిచ్చుకల దినోత్సవం

కవాడిగూడ, మార్చి 20: అంతర్జాతీయ పిచ్చుకల దినోత్సవాన్ని గురువారం దోమలగూడ ఏవీ కళాశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏవీ కళాశాల వృక్షశాస్త్ర విభాగంకు చెందిన డాక్టర్ పున్నమి పద్మ మాట్లాడుతూ ..అంతరించిపోతున్న పిచ్చుకలను సంరక్షించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఇందుకోసం పర్యావరణ హితంగా కొబ్బరిబొండాలను ఉపయోగించి నీటి తొట్టెలను ఏర్పాటు చేయడం జరిగిందని చెప్పారు. సెల్‌ఫోన్ టవర్లను విరివిగా ఏర్పాటు చేయడం, మొబైల్ వాడకం వల్ల పిచ్చుకల సంతతి గణనీయంగా తగ్గిపోతుందన్నారు. కళాశాలల్లో చదువుకునే విద్యార్థినీ విద్యార్థులు మూగ జీవులు, పక్షుల పట్ల జీవవైవిధ్యం, జీవ జాతుల సంరక్షణ వంటి అహింసాయుత ఆలోచనలవైపు విద్యార్థులను మళ్ళించాలన్నదే ఈ కార్యక్రమ ముఖ్యోద్దేశమని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రాజలింగం, ఆచార్య శ్రీనివాస్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, నాగేశ్, రసాయన శాస్త్ర విభాగం అధిపతి డాక్టర్ జగన్మోహన్ రెడ్డి, విద్యార్థినీ విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

కంటోన్మెంట్ నియోజకవర్గ అభివృద్ధికి కృషి

బొల్లారం, మార్చి 20: కంటోన్మెంట్ నియోజకవర్గానికి ప్రత్యేక నిధులు కేటాయించి అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. గురువారం కంటోన్మెంట్ ఏడో వార్డు పరిధిలోని ఆశ ఆఫీసర్స్ కాలనీ, గాంధీ నగర్, అమ్ము గూడ రైల్వే స్టేషన్ రోడ్డు వరకు (సీడీఎఫ్) నిధులతో రూ .1.15కోట్ల వ్యయంతో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు ఎమ్మెల్యే శ్రీ గణేశ్, హైదరాబాద్ జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్, కంటోన్మెంట్ బోర్డు జాయింట్ సీఈవో పల్లవితో కలిసి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజా ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని నియోజకవర్గానికి మరిన్ని ప్రత్యేక నిధులు కేటాయించి అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామని తెలిపారు. త్వరితగతిన పనులు పూర్తి చేసి ప్రజలకు అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బోర్డు నామినేటెడ్ సభ్యురాలు భానుకా నర్మదా మల్లికార్జున్, భవానీ, సరిత, మురళి ముదిరాజ్, జయప్రకాశ్, తేజ్పాల్, తదితరులు పాల్గొన్నారు.

తిరుమలగిరిలో నీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తున్న మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే శ్రీ గణేశ్, కలెక్టర్ అనుదీప్, జాయింట్ సీఈవో పల్లవి

గాంధీ అత్యవసర విభాగంలో అదనంగా 30 పడకల ఏర్పాటు

దవాఖాన సూపరింటెండెంట్ డాక్టర్ సీహెచ్ఎన్ రాజకుమారి

ప్రత్యేక సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న గాంధీ దవాఖాన సూపరింటెండెంట్ డాక్టర్ సీహెచ్ఎన్ రాజకుమారి

బన్సీలాల్ పేట్, మార్చి 20 : రోజురోజుకు పెరుగుతున్న రోగుల సంఖ్యకు అనుగుణంగా అత్యవసర సేవల విభాగంలో అదనంగా 30 పడకలను ఏర్పాటు చేస్తున్నామని గాంధీ దవాఖాన సూపరింటెండెంట్ డాక్టర్ సీహెచ్ఎన్ రాజకుమారి తెలిపారు. గురువారం ఆమె తన చాంబర్‌లో వివిధ విభాగాల హెచ్ఓడీలు, ఆర్ఎంవోలు, నర్సింగ్, సాంకేతిక, పారిశుధ్య సిబ్బందితో కలిసి ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. గాంధీ దవాఖానలో రోగులందరికీ మెరుగైన సేవలు అందిస్తున్నామని, ప్రజలందరికీ ఇక్కడ లభించే వైద్యంపైన విశ్వాసం పెరిగిందని అన్నారు. ముఖ్యంగా అత్యవసర సేవల విభాగమైన క్యాజువాలిటీ వార్డులో ప్రస్తుతం 30 పడకలు అందుబాటులో ఉన్నాయని, అదనంగా 15 శస్త్ర చికిత్సలు, 15 వైద్య చికిత్స కోసం కొత్తగా 30 పడకలను అందుబాటులోకి తెచ్చామని తెలిపారు. ఈ సమావేశంలో డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ సునీల్ కుమార్, ఆర్థోపెడిక్ విభాగం హెచ్ఓడీ ప్రొఫెసర్ డాక్టర్ బి. వాల్యా, జనరల్ సర్జరీ విభాగం హెచ్ఓడీ ప్రొఫెసర్ డాక్టర్ రాజారాం, జనరల్ మెడిసిన్ హెచ్ఓడీ ప్రొఫెసర్ డాక్టర్ ఎల్. సునీల్ కుమార్, ఆర్ఎంఓలు పాల్గొన్నారు.

బేగంపేట ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ఓపెన్ డే

బేగంపేట్, మార్చి 20 : బేగంపేటలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో గురువారం 'ఓపెన్ డే'ను ఘనంగా నిర్వహించారు. దొడ్ల డైరీ అధినేతలు అబ్బవరం మధుసూదన్ రెడ్డి, బాలకృష్ణా రెడ్డి, సూర్యప్రకాశ్, అక్షయ పాత్ర ప్రాంతీయ కార్యదర్శులు అల్లం అవినాశ్, అనూషలు హాజరై విద్యార్థుల పరిశోధనలను అభినందించారు. వారి ప్రయోగాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఇందులో పాల్గొన్న 26 డిపార్ట్‌మెంట్ అధ్యాపకులను ప్రశంసించారు. గత రెండు సంవత్సరాలుగా దొడ్లడైరీవారి సౌజన్యంతో అక్షయపాత్ర ద్వారా కళాశాలలోని 400 మంది విద్యార్థులు పోషక విలువలతో కూడుకున్న మధ్యాహ్న భోజనం అందుకుంటున్నారని కళాశాల ప్రిన్సిపాల్ డా.కె.పద్మావతి తెలిపారు. ప్రాజెక్టుల ప్రదర్శనలో ప్రతిభ చూపిన వారికి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ భాస్కర్ రెడ్డి, ఐక్యూఏసీ కో- ఆర్డినేటర్ డా.ఆనీ షెరాన్, పరీక్షల నియంత్రణాధికారి డా. పుష్ప, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు, ఎన్సీసీ ఆఫీసర్, అధ్యాపకులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఆకట్టుకున్న సినీ సంగీత విభావరి

ముషీరాబాద్, మార్చి 20: సీల్ వెల్ కార్పొరేషన్, కృతిలయ ఫౌండేషన్ల సంయుక్త ఆధ్వర్యంలో గురువారం త్యాగరాయ గాన సభలో నిర్వహించిన సినీ సంగీత విభావరి పలువురిని అలరించింది. ఆమని ఆధ్వర్యంలో గాయనీగాయకులు ఆలపించిన మధుర గీతాలు రంజింపచేశాయి. ఈ కార్యక్రమంలో పోలీసు హౌసింగ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ కోలేటి దామోదర్ గుప్తా హాజరై పలువురికి ఉగాది ప్రతిభా పురస్కారాలను అందించారు. ఓలేటి రంగమణి, ఎంవీ రమణా రెడ్డి, రవి ప్రతాప్ చావ్లా, రామకృష్ణ, కుసుమ భోగరాజు పాల్గొన్నారు.

టీవీ నటులకు సీల్ వెల్ అవార్డుల ప్రదానం

పురస్కార గ్రహీతలతో విజయబాబు

ముషీరాబాద్, మార్చి 20: అభినందన సాంస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో గురువారం త్యాగరాయ గానసభలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు, సిల్ వెల్ టీవీ అవార్డుల ప్రదానోత్సవం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏపీ అధికార భాషా సంఘం మాజీ అధ్యక్షుడు విజయ్‌బాబు ముఖ్య అతిథిగా పాల్గొని బుల్లితెర నటులకు అభినందన, సీల్ వెల్ టీవీ అవార్డులు ప్రదానం చేశారు. టీవీనటులు రాధాకృష్ణ, సింధుజ, సౌందర్య రెడ్డి, జయశ్రీ, ప్రీతి శర్మ, కిరణ్మయి, విజయ, సంజయ్‌భార్గవ్, పృథ్వీ రాజ్, మనోజ్, కృష్ణ తేజ, చైత్రిక రెడ్డిలు అవార్డులు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో బండారు సుబ్బారావు, నటుడు ప్రదీప్, సంజయ్ కిశోర్, అభినందన సంస్కృతి సంస్థ అధ్యక్షురాలు వసుంధర దేవి, వ్యవస్థాపక కార్యదర్శి డాక్టర్ ఈ భవానీ, గౌరవ అధ్యక్షురాలు కృష్ణకుమారి, శోభ, విశాలాక్షి, లలిత రావు, తదితరులు పాల్గొన్నారు.

త్వరలో మంచినీటి సమస్యకు శాశ్వత పరిష్కారం

చిక్కడపల్లి, మార్చి 20: ప్రజలు తమ దృష్టికి తీసుకువచ్చిన మంచినీటి సమస్యలు పరిష్కరించడానికి కృషి చేస్తామని గాంధీనగర్ డివిజన్ కార్పొరేటర్ పావని వినయ్‌కుమార్ అన్నారు. గాంధీనగర్ డివిజన్, అరుంధతినగర్ బస్తీలో మంచినీటి పైప్‌లైన్ వ్యవస్థ పూర్తిగా దెబ్బతినడంతో మంచినీటి కోసం ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని స్థానికులు కార్పొరేటర్ దృష్టికి తీసుకొచ్చారు. దీంతో గురువారం ఇంజినీరింగ్ వాటర్ వర్క్స్ అధికారులు, డిప్యూటీ ఇంజినీర్ గీత, అసిస్టెంట్ ఇంజినీర్ అబ్దుల్ సలామ్, వర్క్ ఇన్‌స్పెక్టర్ మహేశ్, వాటర్ వర్క్స్ సూపర్‌వైజర్ శంకర్, జగన్‌లతో కలిసి ఆమె అరుంధతి నగర్ బస్తీలో పర్యటించి.. సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. దెబ్బతిన్న పైప్‌లైన్ స్థానంలో నూతన మంచినీటి పైప్‌లైన్ వేయించి మంచినీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చేపట్టనున్నామని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు వినయ్‌కుమార్, నవీన్‌కుమార్, రత్న సాయిచంద్, ఉమేశ్, సత్తి రెడ్డి, కుమార్, ఆనంద్‌రావు, అరుణ్‌కుమార్, జ్ఞానేశ్వర్, బస్తీ వాసులు రాజు, ఎల్లయ్య, లక్ష్మి పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ మహేశ్‌కుమార్ గౌడ్‌కు సన్మానం

చిక్కడపల్లి, మార్చి 20: బీసీలకు 42శాతంతో చట్టబద్ధత కల్పిస్తూ అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపించేందుకు కృషిచేసిన ఎమ్మెల్సీ, టీపీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేశ్ కుమార్ గౌడ్‌ను గురువా రం తెలంగాణ గౌడ కల్లు గీత సంఘాల సమన్వయ కమిటీ చైర్మన్ బాలగౌని బాలరాజు గౌడ్, రాష్ట్ర కన్వీనర్ అయిలి వెంకన్న గౌడ్, వర్కింగ్ చైర్మన్ ఎలికట్టే విజయ్ కుమార్ గౌడ్‌లు కలిసి సన్మానించి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

సైబర్ క్రైమ్‌పై అప్రమత్తంగా ఉండాలి : ఏసీపీ

బేగంపేట్ మార్చి20: సైబర్ క్రైమ్ పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని మహంకాళి డివిజన్ ఏసీపీ సైదయ్య అన్నారు. గురువారం కిమ్స్ ఆసుపత్రిలో రాంగోపాల్ పేట్ పోలీసుల ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో సైబర్ క్రైమ్, డ్రగ్స్ పై కిమ్స్ ఆసుపత్రి వైద్యులు, సిబ్బందికి అవగాహన కల్పించారు. గుర్తు తెలియని వ్యక్తులు, నంబర్ల నుండి ఫోన్‌లు వచ్చి.. మేము బ్యాంక్ నుండి మాట్లాడుతున్నాం.. అని చెప్పి.. మీ ఫోన్‌కు ఓటీపీ వచ్చింది.. అది చెప్పండి అని ఫోన్ చేస్తే చెప్పవద్దని సూచించారు. అలా ఏదైనా జరిగితే వెంటనే సైబర్ క్రైమ్ పోలీసులకు, సంబంధిత బ్యాంక్ కు సమాచారం ఇవ్వాలని చెప్పారు. డీఐ గోపి, ఎస్ఐ నర్సింగ్ రావు, కిమ్స్ సీఈఓ భరత్ కాంత్ రెడ్డి, కిమ్స్ ఆసుపత్రి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు కంటి అద్దాలు..

సికింద్రాబాద్, మార్చి 20: ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఉచితంగా కళ్ల అద్దాలను పంపిణీ చేస్తున్నామని సీతాఫల్‌మండి కుట్టివెల్లోడి దవాఖాన డాక్టర్ సైరా జమీన్ అన్నారు. గురువారం జామై ఉస్మానియా ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ఉచితంగా కళ్లద్దాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఫార్మసిస్ట్ మహమ్మద్ జమీల్, ఏఎన్ఎం ఉషలతో పాటు విద్యార్థులు , తదితరులు పాల్గొన్నారు.

బడ్జెట్‌లో బీసీలకు తీవ్ర అన్యాయం ..

చిక్కడపల్లి, మార్చి 20: రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో బీసీలకు తీవ్ర అన్యాయం జరిగిందని బహుజన లెఫ్ట్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు దండి వెంకట్ అన్నారు. గురువారం బాగ్ లింగంపల్లిలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి బడ్జెట్‌లో రూ.20వేల కోట్లు కేటాయిస్తామని హామీ ఇచ్చిందన్నారు. బీసీ కులాల ఆర్థిక, రాజకీయ, సామాజిక, సాంస్కృతిక అభివృద్ధికి తోడ్పడే విధంగా చర్యలు తీసుకుంటామని కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి బీసీ డిక్లరేషన్‌లో ప్రకటించిందని వివరించారు. కానీ అధికారంలోకి వ చ్చాక బీసీలకు ఇచ్చిన హామీలను మర్చి పోయారని మండిపడ్డారు. గత బడ్జెట్‌లో రూ.9వేల కోట్లు కేటాయించినట్లు ప్రకటించినా బీసీ కులాల కార్పొరేషన్‌లకు నయా పైసా విడుదల చేయలేదని ఆయ న విమర్శించారు.

అడ్డుగా ఉన్నవాటిని తొలగించాలి ..

కవాడిగూడ, మార్చి 20 : ధర్నాచౌక్ నుంచి ఇందిరాపార్కులోకి వెళ్లే ప్రధాన ద్వారం మధ్యన ఏర్పాటు చేసిన విగ్రహాలతో వాకర్స్‌కు, సందర్శకులకు ఇబ్బందులు ఎదురయ్యే ప్రమాదం ఉందని ఇందిరాపార్కు వాకర్స్ అసోసియేషన్ సభ్యులు, బీజేపీ నాయకులు అన్నారు. ఇందిరాపార్కులోకి వెళ్లేదారికి అడ్డంగా ఎటువంటి నిర్మాణాలు చేసినా అడ్డుకుంటామని తెలిపారు. ధర్నాచౌక్‌వద్దనున్న ప్రధాన ద్వారం నుంచి ఇందిరా పార్కులోకి వెళ్ళే దారిలో విగ్రహాలు ఏర్పాటు చేయడంతో ఇందిరాగాంధీ విగ్రహం అసలు కనపడకుండా పోతుందని, సందర్శకులు, వాకర్స్ లోపలికి వెళ్ళేందుకు బయటికి వచ్చేందుకు ఇబ్బంది పడాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. ఇందిరాపార్కులోకి వెళ్ళే దారికి అడ్డంగా ఏర్పాటు చేస్తున్న విగ్రహాల వద్ద ఇందిరాపార్కు వాకర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మంద శ్రీనివాస్ ముదిరాజ్, సభ్యులు ప్రభాకర్ యాదవ్, తిరుపతి రెడ్డి, ఆర్.కె.శ్రీనివాస్ ముదిరాజ్, బీజేపీ నాయకులు జి.వెంకటేశ్, మహేందర్‌బాబు, దిలీప్ యాదవ్, ప్రభాకర్, కే శవరాజు, నరసింహా చారిలు గురువారం నిరసన వ్యక్తం చేశారు. వాకర్స్, సందర్శకులు ఇందిరా పార్కులోకి వెళ్లేందుకు అడ్డంగా ఏర్పాటు చేసిన విగ్రహాలను తొలగించేంత వరకూ ఆందోళన చేపడుతామని వారు తెలిపారు. ఈ విషయాన్ని జీహెచ్ఎంసీ ఉన్న తాధికారుల దృష్టికి తీసుకెళ్లి వినతి పత్రాన్ని అందజేస్తామని వారు తెలిపారు.

మహిళలు అన్ని రంగాల్లో ముందుకు సాగాలి

సికింద్రాబాద్, మార్చి 20: సీతాఫల్‌మండి డివిజన్ బీఆర్ఎస్ పార్టీ మహిళా నాయకురాలు ఆధ్వర్యంలో మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు గురువారం నామాలగుండులోని బీఎన్ఆర్ గార్డెన్‌లో జరిగిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా కార్పొరేటర్ హేమ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..మహిళలు అన్ని రంగాల్లో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. మహిళల హక్కులు, సమానత్వం, సాధికారత కోసం ప్రభుత్వాలను ప్రశ్నించాలని అన్నారు. మహిళలు ఆత్మస్థైర్యంతో అడుగు ముందుకేయాలని అన్నారు. ఓ వ్యక్తి జీవితంలో స్త్రీ చాలా పాత్రలు పోషిస్తుంది అని ..తల్లి మొదలు, చెల్లి, భార్య, గురువు ఇలా ఎన్నో బాధ్యతలను ఆమె అలవోకగా చేయగలదు అని అన్నారు. స్త్రీలోని గొప్పదనం ఏంటంటే ఓ వైపు ఇంటిని చక్కబెడుతూనే మరో వైపు సంఘంలోనూ ఎన్నో రోల్స్ పోషిస్తుంది అని, మగవారికి సమానంగా టీచర్, ఇంజినీర్, పైలెట్ వంటి బాధ్యతలను కూడా స్వీకరించి వందశాతం వాటికి న్యాయం చేస్తుందని అన్నారు. అనంతరం వివిధ రంగాల్లో రాణిస్తున్న మహిళలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో చిలకలగూడ ట్రైనీ ఎస్సై కవిత, ఏఎస్సై సబిత, వాటర్ వర్క్స్ మేనేజర్ సవ్య, కుట్టివెల్లోడి మెడికల్ ఆఫీసర్ ప్రత్యూష, ప్రముఖ గాయకురాలు కౌసల్య, బౌద్ధనగర్, మెట్టుగూడ కార్పొరేటర్లు శైలజ, సునీత, బీఆర్ఎస్ మహిళా నాయకురాలు పాల్గొన్నారు.

నామాలగుండు బీఎన్ఆర్ గార్డెన్లో జరిగిన మహిళా దినోత్సవంలో సికింద్రాబాద్ కార్పొరేటర్లు సునీత, హేమ, శైలజ, తదితరులు

'తోటి' గిరిజన తెగ అధ్యయనానికి ఓయూకు మేజర్ రీసెర్చ్ ప్రాజెక్ట్

ఉస్మానియా యూనివర్సిటీ: తెలంగాణ రాష్ట్రంలో అంతరించిపోతున్న 'తోటి' గిరిజన తెగ అధ్యయనానికి ఉస్మానియా యూనివర్సిటీకి మేజర్ రీసెర్చ్ ప్రాజెక్ట్ మంజూరైంది. అంతరించిపోతున్న గిరిజన తెగలను మల్టీ డిసిప్లినరీ దృక్పథంతో అధ్యయనం చేసేందుకు ఓయూ సోషియాలజీ విభాగానికి 'తోటి, ట్రైబ్ ఆఫ్ తెలంగాణ స్టేట్, జియో ఎథ్నిక్ ఐడెంటిటీ, డెమో జెనెటిక్ ప్యాటర్న్స్ అండ్ సోషియో ఎకనామిక్ ట్రాన్సఫర్మేషన్' అనే అంశంపై పరిశోధన చేసేందుకు కేంద్ర ప్రభుత్వ విద్యాశాఖ పరిధిలోని ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ సోషల్ సైన్స్ రీసెర్చ్ ఈ మేజర్ రీసెర్చ్ ప్రాజెక్టును ఎంపిక చేశారు. రెండు సంవత్సరాల కాల పరిమితికి గాను రూ.30 లక్షల విలువైన ఈ ప్రాజెక్టుకు ప్రధాన పరిశోధకులుగా (ప్రిన్సిపల్ ఇన్వెస్టిగేటర్) సోషియాలజీ విభాగం బీవోఎస్ చైర్మన్ డాక్టర్ రామ్ షెఫర్డ్ భీనవేని, సహ పరిశోధకులుగా (కో ఇన్వెస్టిగేటర్) ఓయూ సోషియాలజీ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ సీహెచ్ పరంధాములు వ్యవహరించనున్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

ఉస్మానియా యూనివర్సిటీ: నిరుపేదల ఆరోగ్య పరిరక్షణలో సీఎం ఆర్ఎఫ్ ఎంతగానో ఉపయోగపడుతుందని నగర డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి అన్నారు. లబ్ధిదారుకు సీఎంఆర్ఎఫ్ చెక్కును ఆమె గురువారం డిప్యూటీ మేయర్ క్యాంపు కార్యాలయంలో అందజేశారు. మెదక్ జిల్లాకు చెందిన రామాగౌడ్ గుండె సమస్యకు పద్మావతి హాస్పిటల్‌లో చికిత్స తీసుకున్నారు. దీనికి సంబంధించిన చెక్కును లబ్ధిదారుకు అందజేశారు. మోతే శోభన్ రెడ్డి పాల్గొన్నారు.

అంకెల గారడిగా తెలంగాణ బడ్జెట్

ఓయూ బీఆర్ఎస్వీ నాయకుడు నాగేందర్ కోదాటి

ఉస్మానియా యూనివర్సిటీ: అంకెల గారడిగా తెలంగాణ రాష్ట్ర బడ్జెట్ ఉందని ఉస్మానియా యూనివర్సిటీ బీఆర్ఎస్వీ నాయకుడు నాగేందర్ కోదాటి మండిపడ్డారు. విద్యా రంగానికి 7.5% నిధులను మాత్ర మే కేటాయించడం సిగ్గు చేటని అన్నారు. దేశంలోని రాజస్థాన్, ఢిల్లీ లాంటి రాష్ట్రాలు విద్యపై 20 శాతం పైగా ఖర్చు పెడ